# దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

## మోకాలు లోతు నీళ్ళు! మోకాలు లోతు కూడు!

''మీరంతా తలా ఒక కత చెప్పేసినారు. నన్ను గూడా ఒక కత చెప్పనియ్యండి'' అనింది చాకలింటి దీపం.

''నువ్వు కత చెప్తానంటే మేమే మన్నా వద్దన్నామా! ఇంతకీ ఏంకత చెప్తావ్?'' అని అడిగింది పెద్దింటి దీపం.

''ఏం కతంటే... ? మోకాలు లోతు నీళ్ళు! మోకాలు లోతు కూడు! అనే కత చెప్తాను'' అని చెప్పేసి,

గాలికి రెపరెపమని తలాడిస్తా కతనెత్తుకునింది చాకలింటి దీపం.

* * *

పొద్దు మొలవక ముందే రెడ్డోరిపల్లె నుంచి గాడిదల్ని తోలుకోని వచ్చినారు చాకలి వెంకటప్పన్న, చిన్నక్క. ఇంటింటిముందు నిలబడి,

'చాకలోళ్ళము వచ్చినాము అమ్మణ్ణీ! మాసిన గుడ్డలుంటే వెయ్యండి' అని అడుగుతూ వెళుతున్నాడు చాకలి వెంకటప్పన్న.

మురికి గుడ్డలు వేస్తే మూటకట్టి వీధిలోకి విసురుతోంది చిన్నక్క.

పెదబ్బవాళ్ళ ఇంటిముందు నిలబడింది చిన్నక్క. మాసిన గుడ్డలు తెచ్చి వేసింది కల్లేణమ్మ.

''అమ్మణ్ణీ... బిడ్డకి పెళ్ళి పెట్టుకున్నాము. మీరేదైనా సహాయం చెయ్యల్ల. కలిగిన మారాజులు కండ్లు తెరిస్తే మేము సల్లంగా వుంటాము'' అనింది చిన్నక్క గుడ్డలు లెక్క పెట్టుకుంటా.

''ఏమ్మే... మేపు తామని మొన్ననే గదా ఆవుదూడని తోలకపాయినారు. కోడె దూడని ఈని పాలు ఇస్తా వుండాది.



నెలకి వెయ్యి రూపాయలకి పాలు అమ్ముకుంటా వుండారు. మల్లా ఏమి ఈ నసుగుడు?'' అనింది సద్ది తాగతా చిన్నవ్వ.

''పోనీలేవా.. ఆడబిడ్డ పెళ్ళిగదా! ఆయనకి చెప్పి తాళిబొట్టు నేను చెయ్యిస్తాను. వక్కాకు పెట్టినపుడు నీ కూతురికి పట్టుకోకా రైకా ఎత్తిస్తాను'' అనింది కల్లేణమ్మ.

''నా కడుపులో పాలుపోసినావు తల్లీ! మీ ఇల్లు సల్లంగా వుండాల'' అని చెప్పి గుడ్డలు మూటకట్టుకునింది.

బొజ్జత్త వాళ్ళ ఇంటిముందు నిలబడింది.

''ఏమ్మే చిన్నక్కా.. వారానికి నాలుగుసార్లు వచ్చేదానివి. మూడుసార్లు అయింది. ఇప్పుడు రెండుసార్లు వచ్చేదానికి గూడా కష్టమైపోతా వుండాదే. మేరగింజలు ఇచ్చేది కాకుండా మల్లా మేము గుడ్డలు ఉతుక్కుంటా వుండాము'' అని సొణుక్కుంటా గుడ్డలేసింది బొజ్జత్త.

''మాకు గూడా సేద్దింపనులుంటాయి గదా! మొన్నటివరకు మడి నాటుకున్నాము. నిన్న బిడ్డ పెళ్ళికి ముగుర్తం పెట్టుకున్నేము. ఈపొద్దు గుడ్డలు తికేదానికి వస్తా వుండాము'' అనింది చిన్నక్క.

''మీకేనా... మాకు లచ్చ పనులుంటాయి. రేపు బుధవారం పెద్దగొట్టిగింట్లో పెళ్ళి వుండాది. మాసిన గుడ్డలు కట్టుకోనిపొయ్యేదా? నేను నా కొడుకు'' అని రచ్చకేసుకునింది బొజ్జత్త.

''కోపమెందుకు తల్లీ! మాపటేలకి చూడు మురికి గుడ్డలు మల్లెపువ్వు మాదిరి పలవరిస్తాయి'' అని గుడ్డలు మూటకట్టింది చిన్నక్క.

పెద్దత్త వాళ్ళ ఇంటిముందు నిలబడింది.

''ఏమ్మే చిన్నక్కా... బిడ్డకి పెళ్ళి పెట్టుకున్నావంటా నిజమేనా?'' అని అడిగింది పెద్దత్త.

''ఆడబిడ్డంటే ఆడబిడ్డే కాని ఈడబిడ్డ కాదు గదా అమ్మణ్ణి! బిడ్డ పెళ్ళికి మీరేదన్నా సహాయం చెయ్యాల్ల!'' అని అడిగింది చిన్నక్క.

''ఏం సహాయం చెయ్యమంటావుమ్మే? కాళ్ళా తలకాయ కోసిస్తేనే! కష్టకాలంలో ఏం సహాయం చేస్తాం చెప్పు?'' అనింది పెద్దత్త.

''అట్లంటే ఎట్లమ్మా? మిమ్మల్నే నమ్ముకోని బతుకుతున్నాం. మీకు కలిగినదాంట్లో మాకు ఎడం చేతిని ఇదిలించినా సరే అదే పదివేలు మాకు'' అనింది చిన్నక్క.

''దుడ్డుగా నేనేమీ సహాయం చెయ్యలేను. అంతకు కావాలంటే పెండ్లికి ఒగమూట వడ్లు ఇస్తాను'' అనింది పెద్దత్త.

''వడ్లో దుడ్లో మీ నోటినుంచి జారిన మాటనే పదివేలుగా బావిస్తాను'' అని చెప్పి గుడ్డలు మూట కట్టి మూటని వీపునేసుకునింది.

గుడ్డల మూటల్ని గాడిదల వీపుకెత్తి వాటిని సవటొంకలోకి తోలుకోని పొయినారు.

పొయ్యి ముట్టించి,

సవుడు మన్నేసి మాసిన గుడ్డల్ని బానలో వుడికించినారు.

ఆపాట్నే గుడ్డల్ని తీసి 'ఉస్సో ఉస్సో'మని బండకేసి కొడతా వుతికినారు. ఆ గుడ్డల్ని నీళ్లల్లో అలిసేసరికి మురికి పొట్టూడిపొయినట్టు వూడిపొయింది.

ఆ కొస వొకరు ఈ కొస వొకరు పట్టుకోని ఒక్కొక్క గుడ్డగా ఇసికలో ఆరేసినారు. రంగురంగుల గుడ్డలు గాలికి రెపరెపలాడతా వుంటే కొర్రుని తీసి (ఇంద్రధనస్సుని) ఉతికి నేలమింద ఆరేసినట్టుండాది.

చిన్నక్క బుట్ట ఎత్తుకోని సంగటి పెట్టించుకోని వచ్చేదానికి పల్లెకిపొయింది.

వెంకటప్పన్న బీడీ తాగతా కానగచెట్టు నీడన కుర్చున్నాడు.

ఆ కానగచెట్టు కొమ్మల్లో వాలిన రెండు గువ్వలు ఇట్లా మాట్లాడుకుంటా వుండాయి.

''ఏమే ఏమే... ఈ భూమి మింద చాకలోడికి మోకాలు లోతు నీళ్ళు! మోకాలు లోతు కూడు!



## డెట్టాల్ పిల్ల

రెక్సోనా డెట్టాల్ యాడ్స్ గుర్తు తెచ్చుకుంటే రాధికా మీనన్ రూపం కళ్లముందు కదులుతుంది. ఈ అందగత్తె ఎక్స్‌పోజింగ్‌కి ఏ మాత్రం వెరవదు. ఈ అమ్మాయి బహుముఖ ప్రతిభాశాలి. డాన్స్, సంగీతంలో దిట్ట. పాటలు బ్రహ్మాండగా పాడుతుంది. ప్రయాణాలంటే చాలా ఇష్టం. బొమ్మలు బాగా వేస్తుంది. కానీ, మగవాళ్ల బొమ్మలు వేయాలంటే చికాకు. అందుకే ఆడవాళ్ల బొమ్మలు మాత్రమే వేస్తుంది. యాడ్స్‌లో నటించడం అంత సులభమేమీ కాదంటుంది. ప్రాడక్ట్‌కి బదులు అమ్మాయి మాత్రమే కనబడితే ఆ యాడ్ ఫెయిల్ అయినట్టే అంటుంది.

అంటారు గదా. ఎందుకట్లా?'' అని అడిగింది పెంటిగువ్వ పోతుగువ్వని.

''ఎందుకంటే ఏం చెప్పేది? అది గంగమ్మ చాకలోడికి ఇచ్చిన వరం'' అని చెప్పింది పోతుగువ్వ.

''వరమా.. ఏమని వరమిచ్చింది? ఏమా కత చెప్పరాదా? కొంచేపు ఈ కొమ్మమింద వాలినాము. అలుపు తీర్చుకునేలోపు ఆ కతేందో చెప్పు? ఆ తర్వాత ఎగిరిపోదాము'' అని అడిగింది పెంటి గువ్వ.

పోతుగువ్వ కత నెత్తుకునింది.

ఉత్తీత సంజీవిని పుల్లతో గుడ్డుని పగలకొట్టి చాకలోడ్ని, చాకలోడి పెళ్ళాన్ని పుట్టించింది.

''ఒరే చాకలోడా! నీకంటే ముందు రైతు పుట్టినాడు. నువ్వేం చేస్తావంటే మాసిపాయిన గుడ్డల్ని ఉతికిపెట్టు. రైతు పండించిన పంటలో నీకు ఒక భాగం ఇస్తాడు. ఆవిధంగా నువ్వూ, నీ పెళ్ళాం సుఖంగా బతుక్కోండి'' అని చెప్పింది ఉత్తీత.

చాకలోడు నేరుగా రైతు ఇంటికి పాయినాడు.

''రైతారైతా.. మాసిపాయిన గుడ్డలుంటే వెయ్యి ఉతుక్కోని వస్తాను'' అన్నేడు.

రైతు పెళ్ళాం మాసిపాయిన గుడ్డలు వేసింది.

ఒక గాడిదను మచ్చిక చేసుకోని దాని వీపున గుడ్డల మూటనేసుకోని వంకకి పాయినారు చాకలోడు, చాకలోని పెళ్ళాం.

ఆ వంకలో సాకిరేవుని కట్టుకున్నారు.

సవుడు మన్నేసి బానలో గుడ్డల్ని ఉడకబెట్టినారు. ఆ గుడ్డల్ని బండకేసి 'ఉస్సో ఉస్సో'మని ఉతకతా వున్నేరు.

ఇంతలో,

''ఎవుర్రా ఆడ? నన్ను మురికి చేస్తా వుండేది'' అని అరస్తా నీళ్ళని అలలు అలలుగా తోసుకోని గంగ పైకొచ్చింది.

''గంగమ్మా... మమ్మల్ని క్షమించు తల్లీ! మా తప్పేం లేదు. మురికిని వదలగొట్టేదానికి నీళ్ళల్లో అలిసినామే తప్ప నిన్ను మురికి చేయాలని గాదు తల్లీ!'' అన్నేడు చాకలోడు.

''మీరు చేసిన పాపాలని నాకు అంటిస్తారు. చూడు... నా వొళ్లు ఎట్లా బొబ్బలు లేసిపాయిందో'' అని చూపించింది గంగ.

వొళ్ళంతా బొబ్బలేసినాయి. రసి కారతా వున్నింది.

ఆపాట్నే చాకలోడు, చాకలోని పెళ్ళాం ఏం చేసినారంటే? సవుడు మన్ను తీసుకోని గంగమ్మ వొళ్ళంతా పూసినారు. కొంచేపు ఎండలో నిలుచుకొనేసరికి బొబ్బలు మాడిపొయ్యి పొట్టురాలిపాయింది.

పూలలోని తేనెని తీసి వొళ్ళంతా పూసేసరికి గాయాలు కూడా మానిపాయినాయి. వొళ్లు నునుపు తేలి మెరస్తా వున్నింది.

గంగ సంతోసంగా వాళ్ళని దీవించి,

''మీకు ఈ బూమింద మోకాలు లోతు నీళ్ళు! మోకాలు లోతు కూడు!'' అని వరమిచ్చింది.

అని కత చెప్పుకోని తుర్రుమని ఎగిరిపాయినాయి గువ్వలు.

★

## పిట్టకొంచెం

పిట్టకొంచెం కూత ఘనం లెవెల్లో వుంది రిమీ సేన్. ఇండస్ట్రీ నాడిని బాగా పట్టేసింది. ఎదుటి వాళ్లని పొగడ్డమే పనిగా పెట్టుకుంది. ధూమ్‌లో నటిస్తున్నప్పుడు అభిషేక్ బచ్చన్ అంతటి నటుడే లేడని డబ్బాకొట్టింది. అభిషేక్ తండ్రిని మించిన నటుడు, అతనితో ఎన్నిసార్లయినా నటిస్తానని చెప్పింది. కాని, ఆ తరువాత అభిషేక్ అవకాశాలు అంతంత మాత్రమే, రిమీని పట్టించుకున్నవాళ్లు లేరు. హంగామా'లో నటిస్తున్నప్పుడు అక్షయ్ అంతటి వాడు లేడంది. తనకు వచ్చిన ఛాన్స్‌ల కన్నా, తాను రిజక్ట్ చేసినవే ఎక్కువని అంటోంది. నటన లేకుండా ఎన్ని వేషాలేసినా, అంతే సంగతులు. ఈ సత్యం ఇప్పటికే బోధపడట్టుంది రిమీ సేన్‌కి.



SWEET MAGIC
Opp. D V MANOR
M. G. Road
VIJAYAWADA-10
Phone : 47222